# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా

గురువారం,17 అక్టోబర్ 2024 | 8 పేజీలు


### సీఎం చంద్రబాబుతో

## ఎమ్మెల్యే బడేటి చంటి భేటీ



**అమరావతి /ఏలూరు,మేజర్‌న్యూస్ :** అమరావతి సచివాలయం నందు వివిధ శాఖలకు సంబంధించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) సమావేశమయ్యారు. నియోజక వర్గనికి సంబంధించి పలు అభివృద్ధి పనులుపై ఎమ్మెల్యే చర్చించారు.

### ఎన్టీఆర్ వైద్య సేవల ఆసుపత్రులు పేదలకు

## ఉచిత వైద్యం అందించాలి

**– జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**



**భీమవరం,మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టరేట్ వశిష్ట కాన్ఫరెన్స్ హాల్ నందు బుధవారం ఎన్టీఆర్ వైద్య సేవలకు సంబంధించి నిర్వహించిన డిస్టిక్ డిసిప్లీనరి సమావేశములో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్యసేవలను హాస్పటల్లో పేదలకు ఉచితంగా అందించాలన్నారు. కొన్ని హాస్పిటల్స్ యాజమాన్యం పేషెంట్ల నుండినగదును వసూలు చేస్తున్నారని, వైద్యం అందించుటలోఅలసత్వం వహిస్తున్నారని ఫిర్యాదులు అందాయనిఅన్నారు. ఎన్‌టిఆర్ వైద్య సేవలను ప్రభుత్వం పేదలకు ఉచితంగా అందిస్తుం దని అట్టి వారి నుండి ఎటువంటి నగదును ఆసుపత్రు ల యాజమాన్యాలు వసూలు చేయరాదని అన్నారు. ప్రభుత్వ ఉత్తర్వులను అమలు చేయకుండా ఉన్న వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్టీఆర్ వైద్య సేవలద్వారాఅందిస్తున్న వైద్య సేవలకు ఎటువంటి అంతరాయం కలగకుండా ఆసుపత్రుల యాజమాన్యం వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి విజ్ఞప్తి చేశారు. ఈసమావేశంలో జిల్లా వైద్యశాఖ అధికారి డి.మహేశ్వరరావు, డిసిహెచ్‌ఎస్ పి.సూర్యనారాయణ, ఎన్టీఆర్ వైద్యసేవ జిల్లా సమన్వయ అధికారి డాక్టర్ కీర్తి, ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ బాలకృష్ణ రాజు,వివిధ హాస్పిటల్స్ డాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## పెదపాడులో పల్లె పండుగ

**- పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే చింతమనేని**



**పెదపాడు,మేజర్‌న్యూస్:** పల్లె పండగ ద్వారాబుధవారం ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేశారు. పెదపాడు గ్రామంలో రూ. 50లక్షల రూపాయలతో అభివృధి పనులు చేపట్టగా, అధ్వాన్నం గా ఉన్న తోటగుడెం పెదపాడు రహ దారిని మరో 10లక్షల రూపాయలతో నిర్మిస్తాం. సంక్రాంతి నాటికి ఈపనులు పూర్తయ్యేలా అధికారులు ప్రతినిత్యం పనుల పురోగతిని పర్యవేక్షించాలి. గ్రామంలో అధ్వాన్న స్థితిలో తన గేదెలను మేపుతు ఇబ్బంది పెడుతున్న పాడి రైతు కొరపాటి తిరుపతికి రూ. 2లక్షల 10 వేల రూపాయలతో తిరిగి కట్టే అవసరం లేకుండా పూర్తి సబ్సిడీతో మినీ గోకులాన్ని మంజూరు చేయటం జరిగింది. ఇదే విధంగా పెదపాడు మండలంలో మరిన్ని మిని గోకులాలు మంజూరు చేయటంతో పాటు, సీసీరోడ్లు, డ్రైన్ నిర్మాణాలు చేపట్టి గ్రామ ప్రజలకు అన్నివిధాల మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించి అండగా ఉంటామని అన్నారు.

ఈ కార్యక్రమంలో జన సేన నియోజకవర్గ ఇంచార్జి ఘంటసాల వెంకట లక్ష్మి, పెదపాడు మండల పార్టీ అధ్యక్షులు లావేటి శ్రీనివాస్, కూటమి నాయకులు గుత్తాఅనిల్, సహాపలువురు నాయకులు కార్యకర్తలు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## కష్టంలో ఉన్న 'ఎయిమ్' సైనికునికి అండగా 'అధ్యక్షులు', డిజిపి సునీల్ కుమార్



**టి.నర్సాపురం,మేజర్‌న్యూస్ :** టి.నరసాపురం గ్రామానికి చెందిన అంబేద్కర్ ఇండియా మిషన్ (ఎఇఎమ్) సైనికుడు దూబా విల్సన్ కాన్సర్ తో బాధపడుతుండగా ఎఇమ్ అధ్యక్షులు, డీజీపీ పివి సునీల్ కుమార్ ఆపన్న హస్తం అందించారు. వైద్యం చేయించుకోవడానికి ఆర్ధిక స్తోమత లేక ఇంటి వద్ద వుండి బాధపడుతున్న పరిస్థితిని గమనించి విషయాన్ని ఎయిమ్ అధ్యక్షులు సునీల్ కుమార్ దృష్టికి ఏలూరు జిల్లా ఎయిమ్ అధ్యక్షులు వాసే ఆనంద్ తీసుకెళ్ళడంతో వెంటనే స్పందించారు. సునీల్ కుమార్ బసవ తారకం క్యాన్సర్ హాస్పిటల్ హైదరాబాద్ వారి అపాయింట్ మెంట్ తీసుకుని విల్సన్ను అడ్మిట్ చేయించి అతని వైద్యానికి అయ్యే మొత్తం ఖర్చు తానే చూసుకుంటానని తెలిపారు. బుధవారం ఉదయం ఆసుపత్రిలో 11గంటలకు ట్రీట్మెంట్ స్టార్ట్‌చేశారని, రేడియేషన్‌శక్తి బాడీ ఎంతవరకు తట్టుకుంటుంది అనే విషయాలను రిపోర్ట్స్ వచ్చాక డాక్టర్లు వెల్లడిస్తారని జిల్లా అధ్యక్షుడువాసేఆనంద్‌తెలిపారు. ఈ సందర్భంగా సునీల్ కుమార్‌కు ఎయిమ్ జిల్లా, మండల నాయకులు ధన్యవాదాలు తెలిపారు.

### 32 ప్రత్యేక కౌంటర్ల ద్వారా తక్కువ ధరకే

## పామాయిల్,సన్ ఫ్లవర్

**- 1వ తేదీ నుంచే నిత్యావసరాల పంపిణీ సక్రమంగా నిర్వహించాలి**

**- జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి**



**ఏలూరు,మేజర్‌న్యూస్:** జిల్లాలో ప్రతినెలా ఒకటో తేదీనుంచే నిత్యవసర వస్తువులు పంపిణీ సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.దాత్రిరెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి అధ్యక్షతన పౌరసరఫరాల శాఖ అధికారులు, సిబ్బంది,చౌక ధరల దుకాణం డీలర్ల ప్రెసిడెంట్,మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్ ఆపరేటర్లు, వివిధ ఆయిల్ వర్తక సంఘాల, చాంబర్ ఆఫ్‌కామర్స్ యాజమాన్యంతో సమావేశం జరిగింది. ఈ సందర్బంగాఆమె మాట్లాడుతూ చౌక ధరల దుకాణం,ఎండియూ ఆపరేటర్లకు కందిపప్పు ఎక్కువ సబ్సిడీ ఉండుటచే ముందుగానే విడిపించి, ప్రతినెలా ఒకటవ తేదీ నుండి పదవ తేదీలోపు కార్డుదారులందరికీ పంపిణీచేయాలని ఆదేశించారు. ప్రభుత్వం ఎప్పటికప్పుడు నిత్యవసర సరుకులు అన్నియు ప్రజలకు అందుబాటులో ఉంచడం జరుగుచున్నదన్నారు. ప్రభుత్వ సూచనల మేరకు ధరలను అదుపులోనికి తెచ్చే విధంగా చర్యలను తీసుకోవడం జరిగిందన్నారు. ఇప్పటికే జిల్లాలో 32 పామాయిల్ ,సన్ ఫ్లవర్ తక్కువ ధరతో అందించే ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు.

గతంలోనే అన్ని రైతుబజార్లలో,డిమార్ట్,మోర్,రిలయన్స్ తదితర మార్కెట్లలో బియ్యం, కందిపప్పులను సబ్సిడీపై ప్రజలకు బాటులో అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. సమావేశంలో జిల్లాపౌర సరఫరాల అధికారి ఆర్.సత్యనారాయణ రాజు, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజరు శ్రీలక్ష్మి,ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ నేరెళ్ళ రాజేంద్ర, పలువురు అధికారులు పాల్గొన్నారు.



## సీఎం సహాయ నిధికి వాకర్స్ రూ.5 లక్షలు విరాళం

**ఏలూరు,మేజర్‌న్యూస్:** వాకర్స్ ఇంటర్నేషనల్ తరుపున ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు నాయుడు కి వాకర్స్ డోనర్స్ ద్వారా 5లక్షల రూపాయలను విరాళాలు వసుళ్లు చేసి సిఎంచంద్రబాబుకుచెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వి.మురళీ మోహనరావు, ఆర్కె చిన్నం,రవికృష్ణారావు కె.విసూరిబాబు జిమురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రికి వాకర్స్ ఇంటర్ నేషనల్ చేసే విశిష్ఠ సేవా కార్యక్రమాలు గురించి వివరించగా దానికి వారు అభినందనలు తెలిపారు. ముఖ్యమంత్రికి అన్ని ప్రభుత్వ స్కూల్స్, కళాశాలలో ఉదయం, నడక నడవడానికి 5 గంటల నుండి 7గంటలవరకు చేయడానికి ఉత్తర్వులు జారీ చేయాలని కోరగా వారు దానికి సానుకూలంగా స్పందించి తగు ఉత్తర్వులు ఇస్తామని చెప్పారు. ఏలూరు అల్లూరి సీతారామరాజు స్టేడియంవాకర్ సభ్యులు ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ధాన్యం కొనుగోలుపై రైతులకు అవగాహన కల్పించాలి





**– విత్తనాలు అమ్మే షాపులపై తనిఖీలు నిర్వహించాలి**

**ఏలూరు,మేజర్ న్యూస్:** జిల్లాలో ఈనెల 18వ తేదీ నుండి రీ సర్వేపై రెవిన్యూ అధికారులు గ్రామ సభలు ప్రారంభించడానికి సిద్ధంగా ఉండాలని ఆర్డీవోలను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. బుధవారం జాయింట్ కలెక్టర్ ఛాంబర్‌లో సివిల్ సప్లయి, రెవిన్యూ అధికారులతో రేషన్ పంపిణీ, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, పిజిఆర్ఎస్ లో వచ్చిన అర్జీలు రీఓపెనింగ్ పై వచ్చిన అర్జీలు, రీ సర్వే గ్రామ సభలు, తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లోని అన్ని ప్రభుత్వ రేషన్ దుకాణాల్లో, ఎమ్మెల్సీ పాయింట్లను, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, పెట్రోల్ బంకులు, వంట గ్యాస్ గోదాములను, ధాన్యం కొనుగోలు చేసే రైస్ మిల్లులను, గోనె సంచుల పంపిణీ, సిసి కెమేరాల ఏర్పాట్లు, తదితర అంశాలపై జాయింట్ దిశా, నిర్దేశం చేశారు. ప్రతినెలా 10వ తేదీ నాటికి రేషన్ సరుకుల పంపిణీ పూర్తిచేయాలని పేర్కొన్నారు. నెలలో ఒకసారైనా రెవిన్యూ డివిజనల్ అధికారులు తనిఖీలు నిర్వహించి ఫీడ్ బ్యాక్ నివేదికను అందజేయాలని తెలిపారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న కందిపప్పు, పంచదార సక్రమంగాపంపిణీ జరుగుతున్నదీ లేనిదీ పర్యవేక్షించాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సరఫరా చేసే గోనె సంచులు డ్యామేజ్ లేకుండా పరిశీలించాలన్నారు. రైస్ మిల్లులకు ఇచ్చిన టార్గెట్ ప్రకారం గోనెసం చులను సిద్ధం చేయాలన్నారు. ప్రతి బుధవారం మండల సమన్వయ కమిటీ మండలాల్లో ఏర్పాటుచేసి రీ ఓపెనింగ్ కేసులపై చర్చించుకోవా లన్నారు.సమావేశంలో ఏలూరు, నూజివీడు, జంగారెడ్డిగూడెం ఆర్డీవోలు అచ్యుత అంబరీష్, వాణి, కె.అద్దయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి షేక్ హబీబ్ భాషా, పౌర సరఫరాల జిల్లా మేనేజరు శ్రీలక్ష్మి, జిల్లాపౌర సరఫరాల అధికారి ఆర్.సత్యనారాయణ రాజు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ దేవకిదేవి తదితరులు పాల్గొన్నారు.

## వంగాయగూడెం రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేయాలి



**ఏలూరు,మేజర్ న్యూస్:** వంగాయగూడెం ప్రాంతంలో ప్రధాన రోడ్డుకు మరమ్మతులు వెంటనే వేయాలని సిపిఎం పడమర వీధి శాఖ మహాసభ డిమాండ్ చేసింది. సిపిఎం పడమర వీధి స్థానిక శాఖ మహాసభ చేపల చెట్టు సెంటర్ నందు గల అప్పారావు గ్రంథాలయంలో జరిగింది. ఈ సభలో పడమర వీధి సిపిఎం శాఖ కార్యదర్శి వై ఎస్ కనకారావు మాట్లాడుతూ వంగాయ గూడెం ప్రధాన రహదారి అయిన మెయిన్ రోడ్డు గతుకుల మయంగా మారిందని అన్నారు. వెంటనే వంగాయ గూడెం అరుంధతి పేట ప్రధాన రోడ్డును వేయాలని డిమాండ్ చేశారు. పడమర వీధి ఏరియా లో గాంధీ మైదానం నందు గల మున్సిపల్ గాంధీ మెమోరియల్ హాలు నిరుపయోగంగా మారిందని, దాన్ని ప్రజలకు ఉపయోగపడే విధంగా చేయాలని అధికారులు కోరారు. పడమర వీధి చేపల చెట్టు సెంటర్ నందు గల మున్సిపల్ షాపులు నిరుపయోగంగా ఉన్నాయని వాటిని ఉపయోగంలోకి తేవాలని డిమాండ్ చేశారు. ఆముదాల అప్పలస్వామి కాలనీ,గాంధీ కాలనీ, అరుంధతి పేట, నేరెళ్ల రాజా కాలనీ ,మహేశ్వర కాలనీ, వంగాయ గూడెం,సుబ్రహ్మణ్యం కాలనీ,చిట్టివలస పాకలు,అగ్రహారం ప్రాంతాల్లో రోడు, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. ఈ సభలో జిల్లా నాయకులు గుడిపాటి నరసింహారావు పార్టీ నగర కార్యదర్శి పికిషోర్ సిపిఎం శాఖ కమిటీ సభ్యులు దువ్వాడ దుర్యోధన, మందూరి శ్రీనివాస్,సిహెఛ్. అన్నవరం, తిరుమలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం



**పెదవేగి,మేజర్ న్యూస్ :** మారుమూలన ఉన్న గ్రామాలకు సైతం వైద్యం అందించాలనే లక్ష్యంతో ఏర్పాటుచేసిన ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాంకు ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తుందని పెదవేగి పిహెచ్సి వైద్యాధికారిణి డాక్టర్ మాధవి తెలిపారు. బుధవారం మండలం లోని కూచింపూడి గ్రామంలో గల హెల్త్ సెంటర్లో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆమె తెలిపారు.

ముఖ్యంగా బీపీ, షుగర్, వంటి వాటి పరీక్షలతో పాటు గర్భిణీలు, బాలింతలకు వైద్య పరంగా తగు సూచనలు సలహాలు ఇవ్వడంతో పాటు మందులను కూడా అందించడం జరుగుతుందని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు.

# సెయింట్ థెరిస్సా కళాశాలలో ముగిసిన పీసీబీ సమావేశం



**ఏలూరు, మేజర్ న్యూస్:** స్థానిక సెయింట్ థెరెసా స్వయంప్రతిపత్తి కళాశాలలో 15,16 వ తేదీల్లో ఫిజిక్స్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగం విజయవాడకు చెందిన మైక్రోలింక్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీస్ లిమిటెడ్ వారి సంయుక్త సహకారంతో నిర్వహించిన పిసిబి వర్క్ షాప్ ముగిసింది. 15వ తేదీన జరిగిన మూడవ సెషన్లో విద్యార్థులు కంప్యూటర్ ల్యాబ్ లో పిసిపి విజార్డ్3.1.5 నీ ఉపయోగించి విద్యుత్ సరఫరా,టెస్టర్, నైట్ లాంప్ సర్క్యూట్లను రూపొందించారు. సర్క్యూట్ అంటే విద్యుత్ సరఫరా, అయ్యా టెస్టర్, వైట్ క్లాంప్ డ్రిల్ చేసిన రంధ్రాలను తోటంకం చేయడం ద్వారా పీసీపబిలో స్థిరపరిచారు. రెండు రోజుల వర్క్ షాప్ లో విద్యార్థులు సర్క్యూట్ డిజైనింగ్ పై శిక్షణ పొందారు. ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డ్ లో ఇచ్చింగ్, సర్క్యూట్లను కనెక్ట్ చేయడం లోని నైపుణ్యాలను నేర్చుకున్నారు.ఫిజిక్స్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి డాక్టర్ ఏ నిర్మల జ్యోత్స్న మాట్లాడుతూ ఈ శిక్షణ ద్వారా విద్యార్థులలో ఉన్న నైపుణ్యాలను వెలికి తీయడమే కాకుండా భవిష్యత్తులో స్వయంగా నూతన ఆవిష్కరణలకు అవసరమైన సర్క్యూట్ లను రూపొందించడంలో తగిన శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు.ఆమె ఈ రెండు రోజుల వర్క్ షాప్ కు విచ్చేసిన రిసోర్స్ పర్సన్స్ డాక్టర్ సాంబశివరావు గోవిందరావుకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఫిజిక్స్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి డాక్టర్ నిర్మల జోత్స్న, అధ్యాపకులు డాక్టర్ కే శ్రీలత, అనూష,సరస్వతి,దీప్తి తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పండుగతో గ్రామాలకు పూర్వ వైభవం

**– శంకుస్థాపన చేసిన పనులు సంక్రాంతికి పూర్తి చేసేందుకు ప్రణాళిక**

**– ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్**



**లింగపాలెం,మేజర్‌న్యూస్:** పల్లెలకు పూర్వవైభవం తెచ్చేందుకే పల్లె పండుగ పేరుతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ తెలిపారు. బుధవారం లింగపాలెం మండలంలోని అన్ని గ్రామపంచాయతీ లో సీసీ రోడ్డు శంకుస్థాపనలను అధికారులు ,కూటమి నేతలతో కలసి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్రంలో అధికారం చేపట్టిన వందరోజుల్లోనే పెద్ద ఎత్తున గ్రామాలకు ప్రభుత్వం నిధులు విడుదల చేసిందన్నారు. ఒక పండుగ వాతావరణాన్ని గ్రామ గ్రామాన తీసుకొచ్చిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అభివృద్ధి పనులు చేస్తున్నట్లు ప్రకటించారు. చింతలపూడి నియోజకవర్గమైన నాలుగు మండలాల్లో. అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా గ్రామాల్లో తాగు నీరు, విద్యుత్, రహదారులు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు. శంకుస్థాపన చేసిన పనులన్నింటినీ సంక్రాంతికి పూర్తి చేసేందుకు ప్రణాళిక రూపొందించామన్నారు.

## ట్రాక్టర్‌పై నుండి జాకి పడి వ్యక్తి మృతి



కొయ్యలగూడెం,మేజర్ న్యూస్: బయ్యన్నగూడెం నందు రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. మృతుడు కొల్లు మోషే (30)గా గుర్తించారు. బయ్యన్న గుడెం నుంచి రామంజుపురం సిమ్మెంట్ తూరలతో ట్రాక్టర్‌పై తీసుకు వెళుచుండగా కాలు జారి రోడ్డుపై పడి తలకు బలమైన గాయం తగలడంతో ఘటన స్థలంలోని మృతి చెందాడు. పూర్తి వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎస్సై చంద్రశేఖర్.

## మంత్రి నాదెండ్ల నియామకం పట్ల అప్పల నాయుడు హర్షం



**ఏలూరు,మేజర్‌న్యూస్:** సివిల్ సప్లై శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ను ఏలూరు జిల్లా ఇన్చార్జి మంత్రిగా నియమించడం పట్ల జనసేన పార్టీ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధికార ప్రతినిధి, ఏలూరు నియోజకవర్గ ఇన్చార్జి రెడ్డి అప్పలనాయుడు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం ఏలూరులోని జనసేన పార్టీ కార్యాలయంలో రెడ్డి అప్పలనాయుడు మీడియాతో మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆలోచన విధానాన్ని, ఆశయాలను బలంగా ప్రజల్లోకి తీసుకు వెళ్తున్న నాదెండ్ల మనోహర్ ను ఏలూరు జిల్లా ఇన్చార్జి మంత్రిగా నియమించడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. పరిపాలనా అనుభవం కలిగిన నాదెండ్ల మనోహర్ వల్ల జిల్లా వేగంగా అభివృద్ధి చెందని తెలిపారు. మనోహర్‌ను నియమించిన పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు జనసేన పార్టీ తరఫున రెడ్డి అప్పలనాయుడు అభినందనలు తెలిపారు.

# రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను అడ్డు తొలగించట్లేదు

– ప్రయాణికులకు తగులుతున్నా పట్టించుకోని అధికారులు



బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్: దారికి అడ్డంగా ఉన్న అడ్డు తొలగించటం లేదు. మోహాలకు తగులుతున్న పట్టించుకోవడం లేదు. దగ్గరకు వచ్చేదాకా కనబడటం లేదు. ప్రమాదమని తెలిసినా అధికారులు పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. గత నాలుగు రోజుల నుండి రోడ్డుకి అడ్డంగా ఉన్న మనకెందుకులే అని సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. బుట్టాయిగూడెం నుండి జంగారెడ్డిగూడెం వెళ్ళే ప్రధాన రహదారి మర్లగూడెం గ్రామ సమీపానికి మార్గమధ్యలో చెట్లు కొమ్ములు రోడ్డుకి తగిలేలా కిందకు వేలాడుతున్నాయి. వేగంగా వెళ్లే వారికి దగ్గరకు వచ్చేదాకా కనపడకపోవడంతో మోహాలకు దెబ్బలు తగులుతున్నాయని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. కొంతమంది దగ్గరకు వచ్చి చూసేసరికి వాటిని తప్పించబోయి అదుపుతప్పి పక్కన తుప్పల్లోకి పెడుతున్నారు. రాత్రి సమయంలో ద్విచక్ర వాహనదారులకు సరిగ్గా కనపడకపోవడంతో వాటిని తగులుకుంటూ వెళ్ళవలసిన పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. రాత్రి సమయంలో వాహనాల వెలుగులకు మార్గ మధ్యలో ఉన్న చెట్లు కొమ్ములు కనిపించడం లేదని వాటిని తగులుకుంటూనే దాటుతున్నామని పలువురు ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రధాన రహదారిలో నిత్యం వందల వాహనాలు తిరుగుతూ ఉంటాయి. గత నాలుగు రోజుల నుండి కొమ్ములు కిందకు వేలాడి ప్రయాణికులకు తగులుతున్న అధికారులు పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రయాణికులు బహిరంగంగా విమర్శిస్తున్నారు. అధికారులు ప్రజా ప్రతినిధులు ఈ ప్రధాన రహదారిపై ప్రయాణిస్తున్న వారు కూడా పట్టించుకోవడంలేదని వాహనదారులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నిద్ర మత్తుని వీడిరోడ్డుకి అడ్డంగా ఉన్న కొమ్మలను తొలగించాలని ప్రయాణికులు కోరుకుంటున్నారు.

# 22న భీమడోలులో జాబ్ మేళా

భీమడోలు,మేజర్ న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడాప్,జిల్లా ఉపాధి కార్యాలయం సంయుక్త అధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వర డిగ్రీ కళాశాల (స్కిల్ హబ్), భీమడోలు,ఏలూరు జిల్లా నందు ఈ నెల 22 మంగళవారం న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఏలూరు జిల్లా ఇన్చార్జి వాడపల్లి కిషోర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ ఫెయిర్ నందు ఇన్ఫోవా సోర్స్, హెట్రో ల్యాబ్స్, బజాజ్ క్యాపిటల్ కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారని,సుమారు 220 మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని. ఈ జాబ్ మేళా కు పదవ తరగతి, ఇంటర్, ఐ.టి.ఐ, డిగ్రీ, పి.జి వంటి విద్యార్హతలు ఉండి 18–30 సంవత్సరాల వయస్సు గల వారు అర్హులని తెలిపారు. ఇతర వివరాలకు 8179391045, 9642387539 ను (998885 3335 – టోల్ ఫ్రీ) ఈ జాబ్ మేళాకు హాజరు అయ్యే అభ్యర్థులు తమ బయడేటా,సర్టిఫికెట్స్ నకలతో హాజరు కావాలని తెలిపారు.

# కొప్పర్రులో అమ్మవారి ఊరేగింపు





నర్సాపురం రూరల్,మేజర్ న్యూస్: మండలంలోని కొప్పర్రు గ్రామంలో దసరా సందర్భంగా అమ్మవారు ఆవిష్కరణలు చేశారు. బుధవారంగ్రామంలోఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు.

# వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలి




పెదవేగి,మేజర్ న్యూస్ : పెట్టుబడి వ్యయానికి తగ్గట్టుగా వ్యవసాయాన్ని లాభసాటిగా ఉండేలా మార్పులు చేసుకోవాలని పెదవేగి మండల వ్యవసాయాధికారిణి ముత్యాల ప్రియాంక అన్నారు. పెదవేగి మండలం బాపిరాజుగూడెంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. పంట పొలాల్లో రైతులకు ఆధునిక, సాంకేతిక సాగుపై అవగాహన కల్పించారు.


ఈ సందర్భంగా ఏవో ప్రియాంక మాట్లాడుతూ పెరుగుతున్న పెట్టుబడికి అనుగుణంగా సాగును మార్చుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. రైతులకు అందుబాటులో ఉన్న శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని ఆమె సూచించారు. సమయానికి విత్తడం, యాజమాన్య పద్ధతులను పాటించాలని అప్పుడే ఆశించిన దిగుబడి వస్తుందని, ఆర్థికంగా బలపడతారని ఆమె వివరించారు. ప్రతిరైతుకూడా వ్యవసాయాధికారులు సూచనలు, సలహాలు పాటిస్తూ, సాగులో ఆధునికతను అందుకోవాలని ఏవో తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉద్యానశాఖాధికారిణి కె.రత్నమాల, గ్రామ సర్పంచ్ జోగి పెదపెంటయ్య, ఎంపీటీసీ సభ్యుడు మద్దాల సహదేవుడు, రైతులు తలకొండ జమలయ్య. సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన దసరా ఉత్సవాలు



పెదవేగి,మేజర్ న్యూస్ : దసరా మహోత్సవాల్లో భాగంగా పెదవేగి మండలం కూచి%శీ%పూడి గ్రామంలో గల పెదరామాలయంలో జరుగుతున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను బుధవారం ఘనంగా ముగించారు. ఈ ఉత్సవాల్లో భాగంగా గ్రామంలో అంగరంగ వైభవంగా అమ్మవారి ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. తొమ్మిది రోజులపాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించిన అనంతరం మహా అన్న సమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం ఈరోజు అమ్మవారిని గ్రామంలో డప్పులు, తాళాలు, వివిధ రకాల డ్యాన్సులతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు.

# వామన అలంకరణలో చిన్న వెంకన్న



ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్: వామనుడు అదితికి పుత్రునిగా జన్మించి,బలి చక్రవర్తి దగ్గర నుండి 3 అడుగుల నేల అడిగి త్రివిక్రముడై మొత్తం జగత్తునంతా 2 అడుగులతో, మిగిలిన ఒక అడుగుతో బలి చక్రవర్తిని పాతాళానికి పంపించి అక్కడ రాజుని చేసి తానే స్వయంగా వరాహ రూపంలో ఆ రాజ్యానికి కాపలాగా మారతాడని పండితులు చెబుతారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలలో భాగంగా 5వ రోజు స్వామివారు వామన అలంకరణలో భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించారు. భక్తులు స్వామి వారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# అభ్యాసన సామర్థ్యాలపై అవగాహన ర్యాలీ



ఆగిరిపల్లి,మేజర్ న్యూస్: మండల కేంద్రమైన ఆగిరిపల్లి ఎంపీపీ మెయిన్ పాఠశాలలో గల దివ్యాంగుల కేంద్రం(భవిత)లో అభ్యాసనసామర్థ్యాలపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.డిస్లెక్సియా అవేర్నెస్ మాసంలో భాగంగా ఎంఈఓ 2 కే.ఆనంద్ కుమార్, భవిత కేంద్రం సమగ్ర శిక్షణ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.

ఈసందర్భంగా ఎంఈవో 2 మాట్లాడుతూ విద్యార్థుల్లో చిన్ననాటి నుండే చదవటం, వ్రాయడంలో లోపాలను గుర్తించి, దానిని సరిచేసి ముందుకు సాగేలాచూడాలని సూచించారు. ఈకార్యక్రమంలో డా.ఫిజియో థెరపీ జి.ప్రశాంతి, ఐఈఆర్‌టిలు కే.ఝాన్సీ రాణి,బి రజిని,అంగన్వాడి సిబ్బంది,దివ్యాంగుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ అంతర్గత రోడ్ల నిర్మాణమే ధ్యేయం





కలిదిండి,మేజర్ న్యూస్: గ్రామీణ అంతర్గత రోడ్ల నిర్మాణమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అంగ్రాజు శ్రీనివాసరావు అన్నారు. కలిదిండి మండలం మట్టగుంట గ్రామంలో పల్లె పండగ పంచాయతీ వారోత్సవాలలో భాగంగా రూ.15.44 లక్షల మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ నిధుల నుండి మంజూరైన మూడు సిసి రోడ్లను అధికారులు,నాయకులు తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారంతో రాష్ట్రవ్యాప్తంగా 4500 కోట్లతో గ్రామీణ ప్రాంతాలలో రోడ్లను నిర్మాణం చేపట్టబోతున్నారని తెలిపారు. దీనివల్ల గ్రామీణ ప్రాంతాల రోడ్లకు మహర్దశ పట్టనున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు నాగిడి వీరబ్రహ్మం, అంగ్రాజు దుర్గారావు, తిరుమాని పాండురంగారావు , ఒడుగు గణపతి,, నల్లమోతి వెంకటేశ్వరరావు, తిరుమాని గోపాలకృష్ణ, తిరుమల శెట్టి వెంకటేశ్వరరావు, కోకా తాతయ్య, దున్న సత్యనారాయణ, రాజనాల రవి, పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాస్ ఉపాధి హామీ ఏపీవో ఆనంద్ పంచాయతీ కార్యదర్శి శేఖర్ వీఆర్వో దేవిడ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సేవలు మెరుగు పరుచకపోతే చర్యలు





**– ఆకివీడు,ఆచంట ఆసుపత్రులలోని వైద్యులు, సిబ్బందికి కలెక్టర్ హెచ్చరిక**

**– పేదలకు వైద్యసేవలు అందించడంలో వైద్యులు చొరవ చూపాలి**

**భీమవరం,మేజర్‌న్యూస్:** బుధవారం స్థానిక కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఏరియా హాస్పిటల్స్, సి. హెచ్.సి ల పనితీరుపై క్షుణ్ణంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఆసుపత్రుల పని వేళల్లో వైద్యులు ఎట్టి పరిస్థితుల్లో ఆస్పత్రుల నందు ఉండాల్సిందేనని గట్టిగా హెచ్చరించారు. ఎఫ్.ఆర్.ఎస్ హాజరు కచ్చితంగా నమోదు చేయాలని, తదుపరి సమీక్షలో హాజరు నమోదులో లోటుపాట్లను ఉపేక్షించేది లేదన్నారు. కొన్ని వైద్య సేవలకు నగదు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయని ఇటువంటి వాటిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదన్నారు. ప్రభుత్వ హాస్పిటల్స్‌కు పేదవర్గాల ప్రజలు వస్తుంటారని, వాళ్ల వద్ద నగదు వసూలు అనేది క్షమించరాని నేరం అన్నారు. ఆసుపత్రి నందు ప్రసవాలు పెరగాలన్నారు. గర్భిణీ స్త్రీలు ఎనిమియాతో ఎట్టి పరిస్థితుల్లో బాధపడ కూడదు అన్నారు. ఆకివీడు, ఆచంట ఆసుపత్రులలో వైద్య సేవలను మెరుగుపరుచుకోవాలని గట్టిగా హెచ్చరించారు. ఇన్ పేషెంట్లు, మైనర్ సర్జరీలు ఇంప్రూవ్ చేయాలని సూచించారు. ఎన్టీఆర్ వైద్య సేవలను మెరుగుపరచడంతో పాటు, కంటి శస్త్ర చికిత్సలను పెండింగ్ లేకుండా పూర్తి చేయాలన్నారు. మెరుగైన వైద్య సేవలను అందించేందుకు అవసరమైన పరికరాలను కొనుగోలు చేయాలని సూచించారు.ఈ సమావేశంలో డిసిహెచ్ఎస్ డా.పి. సూర్యనారాయణ, డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ మహేశ్వరరావు, ఏపీఎంఐడిసి డి.ఈ శ్రీనివాసరెడ్డి, సివిల్ సర్జన్ అండ్ గైనకాలజిస్ట్ డాక్టర్ వి.అరుణ, సిఎస్ ఆర్థో డాక్టర్ ఒంగోలు రవికుమార్, భీమవరం ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ వి.మాధవి కళ్యాణి,ఆకివీడు సిహెచ్సి డాక్టర్ ఏ వి ఎల్ ఎస్ గణేష్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి 165 నిర్మాణ ప్రగతిపై సమీక్షించిన జెసి

**ఏలూరు,మేజర్‌న్యూస్:**జిల్లాలోని కైకలూరు,మండవల్లి,ముదినేపల్లి మండలాల గుండా నిర్మించబడుతున్న జాతీయ రహదారి 165 నిర్మాణ ప్రగతిపై జిల్లా, జాయింట్ కలెక్టర్, పి.ధాత్రిరెడ్డి సంబంధిత అధికారులపై సమీక్షించారు. బుధవారం జెసిఛాంబర్‌లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కైకలూరు,మండపల్లి, ముదినేపల్లి మండలాలలో భూకరణలో భూములు కోల్పోయి ఇంతను నష్టపరిహారము కొరకు క్లెయిములు దాఖలు చెయ్యని రైతుల నుండి క్లెయిములు సేకరించవలసిందిగా సంబంధిత తహశీల్దార్లను ఆదేశించారు. మండవల్లి గ్రామములో నేషనల్ హైవే అధికారులు నేరుగా కొనుగోలు చేయడానికి ప్రతిపాదించిన య.0.29 సెంట్లు భూమి విషయములో మ్యుటేషన్ను ఈనెల 18వ తేదీలోగా పూర్తి చేయాలని తహశీల్దార్‌ను ఆదేశించారు. కైకలూరు మండలము భూసేకరణ కాబడిన భూములలో ఉన్న చేపల చెరువుల గట్లను వీలైనంత తొందరగా తొలగించేలా రైతులతో చర్చించి తగిన చర్యలు తీసుకోనవలసిందిగా తహశీల్దార్ను ఆదేశించారు

కైకలూరు మండలం గోపవరం,భుజబలపట్నం గ్రామములలో జాతీయ రహదారి ఎలైన్మెంట్‌ను మార్చవలసిందిగా రైతులు చేసిన విజ్ఞప్తిపై సమీక్షించి సంబంధిత రైతులతో చర్చలు జరిపి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకొనవల సిందిగా తహశీల్దార్‌ను ఆదేశించారు. కైకలూరు మండలము సింగాపురం నుంచి సోమేశ్వరం వరకు జాతీయ



రహదారి నిర్మాణము పనులు అసంపూర్తిగా జరగడం వలన ప్రజలు ఇబ్బందులు పడుచున్నారని దిన పత్రికలలో వ్యతిరేక వార్తలు ప్రచురితమవుతున్నాయని, వెంటనే భూసేకరణ జరిగిన భూములలో రోడ్డు నిర్మాణము త్వరితగతిన పూర్తి చేయవలసిందిగా కార్యనిర్వాహక ఇంజినీర్,విజయవాడ వారిని ఆదేశించారు.సమావేశములో జాతీయ రహదారి165 కార్య నిర్వాహక ఇంజనీర్ టి.సంజీవ రాయుడు, ఉప కార్య నిర్వాహక ఇంజినీర్ యం.సత్యనారాయణ రావు, కైకలూరు, మండవల్లి మండలాల తహశీల్దార్లు, కలెక్టరేట్ ల్యాండ్ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# పల్లె పండుగతో గ్రామాల అభివృద్ధి :ఎమ్మెల్యే బొలిశెట్టి



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామాలఅభివృద్ధికి పల్లె పండుగ వారోత్సవాలు చేపట్టారని శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు.తాడేపల్లిగూడెంరూరల్ మండలం ఇటుకలగుంట గ్రామంలో బుధవారం జరిగిన పల్లె పండుగ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గడిచిన ఐదు సంవత్సరాలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏ గ్రామంలోనూ కనీసం రోడ్డు నిర్మాణం చేపట్టలేదని విమర్శించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్‌లు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారంతో కేంద్రం నుంచి పెద్దఎత్తున నిధులుతీసుకువచ్చి రాష్ట్రాన్నిఅభివృద్ధి చేస్తున్నారన్నారు. ఇటుకలగుంట నుంచి ఆరుగొలను గ్రామానికి రహదారి నిర్మాణానికి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు 40 లక్షల రూపాయలు మంజూరయ్యాయి అన్నారు.

తొలుత ఇటుకలగుంట నుంచి ఆరుగొలను రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన శిలాఫలకాన్ని ఎమ్మెల్యే బొలిశెట్టి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్లాది విశ్వనాథ్,ఈ.వో.పీ.ఆర్.డి. ముప్పిడి వెంకటేష్, గ్రామ సర్పంచ్ మర్లపాటి వీరవెంకటసుబ్బలక్ష్మి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ బి.రాజా శ్రీనివాస్, పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాస్, గ్రామ పంచాయతీ కార్యదర్శి విజయ జనసేన నాయకులు వర్తనపల్లి కాశి, కాళ్ల గోపికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే గ్రామాలు అభివృద్ధి

– ఎమ్మెల్యే బాలరాజు



**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్:** గ్రామాభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. మండలంలోని కామయ్యకుంట, కోయ రాజమండ్రి, బుట్టాయిగూడెం గ్రామాలలో రూ.4 కోట్ల నిధులతో సిసి రోడ్ల నిర్మాణానికి బుధవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి పనులతో గ్రామాలు కళను సంతరించుకుంటున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ధృడ సంకల్పంతో గ్రామాల అభివృద్ధికి పల్లె పండగ కార్యక్రమం తీసుకురావడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ కరాటం రాంబాబు, స్థానిక సర్పంచ్ తెల్లం వెంకాయమ్మ, జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, పాదం నాగకృష్ణ, జిల్లా కార్యదర్శి గడ్డమును రవికుమార్,మండల అధ్యక్షులు మెట్ట బుచ్చిరాజు, జనసేన పార్టీ నాయకులు కసుకుర్తి ఉమా, వెట్టి మాధవ్, ఎస్పై ఉమా మహేశ్వర రావు, ఎంపీడీవో జ్యోతి, వెలుగు ఏపీఎం పద్మావతి,నల్లూరి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ అధికారులతో జెడ్‌పి చైర్ పర్సన్ సమీక్ష



ఏలూరు,మేజర్ న్యూస్: ఏలూరు జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వకహణ అధికారి, భీమవరం, జంగారెడ్డిగూడెం, రాజమండ్రి,నరసాపురం, కొవ్వూరు డివిజన్‌కు సంబందించిన పంచాయతిరాజ్ ఆర్‌డబ్ల్యూఎస్,ఇంజనీరింగ్ అధికారులతో జిల్లా పరిషత్ నుండి మంజూరు అయిన పనుల పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించిన ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్.

## గ్రామాల్లో పండగ వాతావరణం : ఎమ్మెల్యే డా.కామినేని




కైకలూరు,మేజర్ న్యూస్: ఎన్‌డిఏ కూటమి అధికారం చేపట్టిన 100 రోజుల్లోనే పెద్ద ఎత్తున గ్రామాలకు ప్రభుత్వ విడుదల చేశారు. కైకలూరు మండలం వరాహపట్నం, సీతనపల్లి, దొడ్డిపట్ల, రామవరం గ్రామాల్లో పల్లె పండుగ-పంచాయతీ వార్షికోత్సవాలు సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ కార్యక్రమంలో పాల్గొని కూటమి నాయకులతో కలిసి సిమెంట్ రోడ్డు నిర్మాణానికి పూజ చేసినారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాలకు పూర్వవైభవం తెచ్చే అందుకే పల్లె పండుగ పేరుతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. పల్లె పండుగ వార్షికోత్సవంలో భాగంగా గ్రామాల్లో త్రాగునీరు, విద్యుత్, రహదారులు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వరహపట్నం గ్రామ సర్పంచ్, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వహణ కార్యదర్శి పూల రామచంద్రరావు (రాజి) కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెలే ప్రగతికి పట్టుకొమ్మలు - పల్లెల్లో అభివృద్ధికి శ్రీకారం

### - మాజీ మంత్రి పితాని సత్యనారాయణ



**పెనుగొండ,మేజర్ న్యూస్:** పల్లెలే ప్రగతికి పట్టుకొమ్మలని గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు కూటమి ప్రభుత్వం లక్ష్యమని మాజీ మంత్రి ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. పెనుగొండ మండలం చినమల్లం లో పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా రూ 50 లక్షల వ్యయంతో నిర్మించే డ్రైనేజీలకు సిమెంట్ రోడ్లకు భూ పూజ నిర్వహించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యం పల్లెలతోనే అభివృద్ధితోనే సాధ్యమని అన్నారు. గ్రామాల్లో ప్రజల మౌలిక సదుపాయాలు కల్పించి తద్వారా గ్రామ అభివృద్ధి దేశ అభివృద్ధి సాధ్యపడుతుందని అన్నారు. జగన్ మోహన్ రెడ్డి ఐదేళ్ల ప్రభుత్వం లో గ్రామపంచాయతీ సొమ్ము లూటీ చేసి దారి మళ్లించిన ఘనుడు జగన్మోహన్ రెడ్డి అన్నారు. మళ్లీ గ్రామపంచాయతీలకు పూర్వం తీసుకురావాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ పనిచేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం కక్షలు కార్పన్యాలకు తావులేని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలునిర్వహించాలని దృఢ సంకల్పంతో ముందుకు సాగుతుందన్నారు. దీపావళి కానుక మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లో పంపిణీ కార్యక్రమాలు నిర్వహించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆచంట జడ్పీటీసీ ఉప్పలపాటి సురేష్ బాబు,చినమల్లం సర్పంచ్ చిట్టూరి సుబ్రహ్మణ్యం,ఉప సర్పంచ్ మానుకొండ వెంకటేష్, ఎంపీటీసీ బొక్క ఏడుకొండలు, జనసేన మండల అధ్యక్షులు కొండవీటి శ్రీనివాసరావు, టిడిపి మండల అధ్యక్షులు వెలిచేటి బాబు రాజేంద్రప్రసాద్, ప్రధాన కార్యదర్శి జి.లోకేశ్వరరావు,కేత మీరయ్య,ఎంపీడీవో, అధికార ప్రతినిధులు,కూటమి నాయకులు పాల్గొన్నారు.

## స్వామివారి దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలి : డిఎన్ఆర్



**కైకలూరు,మేజర్ న్యూస్:** వైస్సార్సీపీ ఏలూరు జిల్లా పార్టీ అధ్యక్షులు,మాజీ శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు (డిఎన్ఆర్) కైకలూరు మండలం తామరకొల్లులో శ్రీ కోదండ రామాలయం పునః ప్రతిష్ట, ,అన్న సమారాధన సందర్భంగా జరిగిన అఖండ అన్న సమారాధన కార్యక్రమం పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. స్వామివారి చల్లని తండ్రి రామయ్య ఆశీస్సులు ప్రతి ఒక్కరికి కలగాలని స్వామి వారికి నమస్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు,సర్పంచ్ బట్రాజ్ శివాజీ, వైస్సార్సీపీ సీనియర్ నాయకులు బోడావుల అప్పయ్య, మీగడ బాబీ, బుర్ల వెంకన్న, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ కొట్టడంతో చూడి గేదె మృతి

### - లక్ష రూపాయలు నష్టం వచ్చిందని బాధితుడి ఆవేదన



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్:** విద్యుత్ షాక్ కొట్టడంతో చూడుగేద అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన జీలుగుమిల్లిలో బుధవారం జరిగింది. బాధితుడు గుడెల్లి చంద్రం తెలిపిన వివరాల ప్రకారం జీలుగుమిల్లిలోని చిర్రివారిగూడెం రోడ్లో ఒక రైతు పొలంలో గేదెలను మేపేందుకు ఉదయం తోలికి వెళ్ళినట్లు తెలిపాడు. అయితే పొలంలోని కరెంటు ట్రాన్స్ పార్మర్ బాగా క్రిందకి బిగించి ఉండంతో అటువైపుగా వెళ్లిన చూడే గేదెకి ట్రాన్స్ పార్మర్‌కు ఉన్న విద్యుత్ తీగ తగలడంతో అక్కడికక్కడే మరణించింది. చూడు గేదె లక్ష రూపాయలు విలువ చేస్తుందని గేదెలపై ఆధారపడి జీవిస్తున్నట్లు బాధితుడు రోధిస్తూ తెలిపాడు. ఇటీవలే తన భార్య మృతి చెందడం వెంటనే గేదె మరణించడంపై మరింత ఆవేదన చెందాడు. విషయం తెలిసిన రైతులు సంఘటన స్థలానికి చేరుకొని బాధితుడని ఓదార్చి ప్రభుత్వం నుండి సహాయం అందించేలా అధికారులు కృషి చేయాలని విన్నవించారు. విషయం తెలుసుకున్న విద్యుత్ శాఖ అధికారులు సంఘటన వద్దకు చేరుకుని ట్రాన్స్ పార్మర్ కు ఉన్న కరెంట్ ను తీగలను తొలగించారు. జరిగిన సంఘటనను ఉన్నతాధికారులకు తెలియజేశామని ప్రభుత్వం నుంచి వచ్చే సహాయాన్ని బాధితుడికి అందించేందుకు కృషి చేయనున్నట్లు బాధితుడికి వెల్లడించినట్లు విద్యుత్ శాఖ అలైన్మెంట్ నాగేశ్వరరావు తెలిపారు.


## బిజెపి క్రియాశీలక సభ్యత్వాలు



**మొగల్తూరు,మేజర్ న్యూస్ :** బీజేపీ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు దాసరి బాబీ అద్వర్యంలో మొగల్తూరు మండలంలో అత్యధికంగా క్రియాశీలక సభ్యత్వాలు చేయించారు.

ఈ సభ్యత్వాన్ని నియోజకవర్గ కన్వీనర్ మేకల సతీష్‌కు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా బాబీని సతీష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పులపర్తి రమేష్, ఇంటి ఏడుకొండలు, బొరుసు శివ, అందే నానాజీ,కడలి శ్రీమన్నారాయణతదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ఎదుర్కోలు ఉత్సవం







**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** చిన్న తిపరుతిగా ప్రసిద్ధి చెందిన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆశ్విజ మాసతిరు కల్యాణ కళ్యాణ మహోత్సవాలలో భాగంగా బుధవారం సాయంత్రం ఏడు గంటలకు ఎదుర్కోలు ఉత్సవం నిర్వహించారు. స్వామివారి బ్రహ్మోత్సవాల్లో తిరు కళ్యాణ మహోత్సవం జరిగే ముందు రోజున ఎదుర్కోలు ఉత్సవం జరపటం సంప్రదాయబద్ధమైనది. ఆగమశాస్త్ర విధిగా అర్చకులు ఈ ఎదుర్కోలు ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీవారి గర్భాలయ సన్నిధి లో స్వామి అమ్మవార్ల కళ్యాణ మూర్తులను ఉంచి అర్చకులు అలంకరించారు. ఆ తరువాత వేదఘోష నడుమ అర్చకులు ఎదుర్కోలు ఉత్సవం నిర్వహించారు. కొందరు అర్చకులు స్వామివారి గుణగణాలను మరికొందరు పద్మావతి ఆండాళ్ అమ్మవార్ల ఔన్నత్యాన్ని కీర్తిస్తూ ఈ ఎదుర్కోలు ఉత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. గురువారం రాత్రి 9 గంటలకు శ్రీ స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ ప్రాంగణములోనిర్వహించనున్నట్లు.ఆలయ కార్యనిర్వాహణాధికారి వి వి ఎస్ ఎన్ మూర్తి తెలిపారు.

# జిల్లా వ్యాప్తంగా డిజె సౌండ్ సిస్టం నిషేధించాలి

### - ఫ్రీ లిటిగేషన్ కేసు దాఖలు చేసిన సీనియర్ న్యాయవాది భీమేశ్వరరావు

### - 21న కోర్టుకు హాజరు కావాలని కలెక్టర్,ఎస్పీ, డిపిఓకు నోటీసులు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** డీజే సౌండ్ సిస్టం వల్ల విపరీతమైన శబ్ద కాలుష్యం వ్యాప్తి చెంది ప్రజలు ప్రజల మానసిక స్థితి దెబ్బతింటుందని, వెంటనే డీజే సౌండ్ సిస్టమ్ ను జిల్లా వ్యాప్తంగా నిషేధించాలని ప్రముఖ సీనియర్ న్యాయవాది చిక్కా భీమేశ్వరరావు జిల్లా అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఇందుకు సంబంధించి డిస్టిక్ లీగల్ సర్వీస్ అథారిటీ ఏలూరు కోర్టులో ఫ్రీ లిటిగేషన్ కేసుగా దాఖలు చేశారు. ఈ పిటిషన్ పరిశీలించిన జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.రత్న ప్రసాద్ ప్రతివాదులైన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా పౌర సంబంధాల అధికారి, ఏలూరు కార్పొరేషన్ కమిషనర్లకు నోటీసులు జారీ చేశారు. ఈనెల 21వ తేదీన డిస్టిక్ లీగల్ సర్వీస్ అథారిటీ కోర్టుకు హాజరుకావాలని న్యాయమూర్తి వారికి నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా న్యాయవాది చిక్కా భీమేశ్వరరావు మాట్లాడుతూ ఈ డిజె సౌండ్ సిస్టమ్ 5 నిమిషముల పాటు వింటే 50 నుండి 70 డెసిబెల్స్ కంటే ఎక్కువ శబ్దం వస్తుందని అది ఒక వ్యక్తి గుండెను ప్రభావితం చేస్తుందన్నారు. అలాగే వ్యక్తి గుండెపై హానికరమైన ప్రభావం చూపుతుందిని,60 డెసిబెల్స్ కంటే ఎక్కువ శబ్దాన్ని వినినట్లయితే మనుషులు వినికిడి శక్తిని కూడా కోల్పోతారన్నారు. ఈ అధిక డెసిబెల్స్ కంటే ఎక్కువ శబ్దాన్ని ఉపయోగించడం వల్ల వ్యక్తి రక్తప్రసరణపై కూడా ప్రభావం చూపుతుందన్నారు. ఏలూరు నగరంలోనే కాకుండా జిల్లా వ్యాప్తంగా ప్రారంభోత్సవాలకు, ఊరేగింపుల కు, జాతర్లకు, గ్రామోత్సవాల కు, వివిధ ఫంక్షన్లకు డిజె సౌండ్ సిస్టమ్‌ను ఉపయోగించడం వల్ల విపరీతమైన శబ్ద కాలుష్యం వెదజల్లుతుందన్నారు. డీజే సౌండ్ సిస్టం వల్ల విలువడే అధిక శబ్దం వల్ల ప్రజలు గుండె జబ్బుల బారిన పడుతున్నారని,తెలియని పరిస్థితిలో మృత్యువాత పడుతున్నారని న్యాయవాది చిక్కా భీమేశ్వరావు ఆవేదన వ్యక్తం చేశారు.

## సర్పంచ్ సస్పెన్షన్

### - ఉప సర్పంచ్‌కు నూతన బాధ్యతలు





ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్: ద్వారకాతిరుమల సర్పంచ్ స్వర్ణలతను అవినీతి ఆరోపణలతో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి సస్పెండ్ చేశారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఉప సర్పంచ్ గా ఉన్న బొండాడ సావిత్రిని సర్పంచ్‌గా నియమించాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. దీంతో గ్రామంలోని ఒకటో వార్డు సభ్యురాలు, ప్రస్తుత ఉప సర్పంచ్ సావిత్రి సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు.

# నేడే వాసవి మాత రథోత్సవం



తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్: తాడేపల్లిగూడెం ఏలూరు రోడ్ లో వేంచేసి ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి పంచాయతన క్షేత్రంలోని అమ్మవారు వెండి రథం పై పురవీధులలో ఊరేగించ నున్నారు. బుధవారం మధ్యాహ్నం 3 గంటల నుండి తాడేపల్లిగూడెం పట్టణంలోని ప్రధాన రహదారుల గుండా రేలంగి చిత్ర మందిర్ నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు, సాయిబాబా గుడి వద్ద నుండి లక్ష్మీనారాయణ సెంటర్ల మధ్య ఉన్న ప్రధాన రహదారిలో సుమారు 250 మంది కళాకారులతో వాసవి మాత ఊరేగనున్నదని ప్రముఖ చార్టెడ్ అకౌంట్,రథోత్సవ కమిటీ చైర్మన్ నారాయణ రాంబాబు తెలియజేశారు. వివిధ రాష్ట్రాలకు చెందిన కళాకారులు ఇప్పటికే తాడేపల్లిగూడెం చేరుకున్నారని వారందరికీ తగిన వస్తువులు ఏర్పాటు చేస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు కొర్లేపర శ్రీరామచంద్రమూర్తి, ఉత్సవ కమిటీ అధ్యక్షులు వబిలిశెట్టి నటరాజులు ఈ ఊరేగింపు కు సంబంధించి లైటింగ్, ప్రసాదాల వితరణ వివిధ కార్యక్రమాల గురించి చర్చించారు.

గౌరవ అధ్యక్షులు మారం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ రథోత్సవాన్ని అంతా ప్రతిష్టాత్మకంగా ప్రజల అందరికీ అమ్మ ఆశీస్సులు అందేలా చూడాలని ఈ రథోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు వాసవి క్లబ్ అధ్యక్షులు నున్న ఆనంద్ తెలియజేశారు.

అధ్యక్షుడు కొర్లెపర రాము మాట్లాడుతూ భక్తులకు ఏ విధమైన అసౌకర్యాలు కలగకుండా వివిధ కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. ఉత్సవ కమిటీ అధ్యక్షులు నటరాజ్ మాట్లాడుతూ పోలీసు రక్షణ శాంతిభద్రతలు,ప్రసాద వితరణ వంటి కార్యక్రమాలకు ఎటువంటి విఘాతాలు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ ప్రధాన కార్యదర్శి నన్నాసుందర్రావు, కోశాధికారి బొగవిల్లి రమేష్,ఆలయ కార్యదర్శులు ఆలపాటి సత్యనారాయణ, పూర్వాధ్యక్షులు డైరెక్టర్లు ఉపాధ్యక్షులు సభ్యులు పాల్గొన్నారు.

## అభివృద్ధి - సంక్షేమం కూటమి ప్రభుత్వానికి రెండుకళ్లు : ఎమ్మెల్యే బడేటి చంటి





ఏలూరు,మేజర్ న్యూస్: అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వానికి రెండుకళ్ళని ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. ఏలూరు నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే బడేటి చంటి కృషి చేస్తున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడం ఒకపక్క, ప్రజాసమస్యలకు శాశ్వత పరిష్కారమార్గాలు చూపడం ఇంకోపక్క. వెరసి ప్రజారంజక పాలనను మరింత సమర్థవంతంగా అందించేందుకు కృషిచేస్తూ వస్తున్నారు.

ఇదేక్రమంలో తాజాగా ఏలూరు పవర్‌పేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వినతులందించేందుకు వచ్చిన వారితో కిక్కిరిసింది. తనను కలిసేందుకు వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే చంటి వారి నుండి వినతులు స్వీకరించారు.

ఆయా సమస్యలకు పరిష్కార చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చునని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, టిడిపి నాయకులు చల్లా వెంకట సత్య వరప్రసాదరావు, మామిళ్ళపల్లి పార్థసారథి, బెల్లపుకొండ కిషోర్, ఆర్నేపల్లి తిరుపతి, నెరుసు వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణకు ముందస్తు చర్యలు



ఏలూరు,మేజర్‌న్యూస్: రాబోవు 2024-25 ఖరీఫ్ పంట కాలములో ధాన్యం కొనుగోలుకు ముందస్తు ప్రణాళికలో భాగముగా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రి రెడ్డి జిల్లాలో ధాన్యం కొనుగోలు చేసిన ధాన్యమును రైస్ మిల్లులకు తరలించుటకు అవసరమైన రవాణా వాహనాలు ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఖరీఫ్ 2024-25 పంట కాలమునకు సంబంధించిన ధాన్యం సేకరణ ప్రక్రియ అతి త్వరలో ప్రారంభము కానున్న నేపధ్యంలో జిల్లాలో 1 లక్షల 80 వేల ఎకరాలలో వరి పంట సాగు కాబడగా సుమారుగా 5 లక్షల 60 వేల మెట్రిక్ టన్నుల ధాన్యము దిగుబడి రావొచ్చునని, అందులో సుమారుగా 3 లక్షల 40 వేల మెట్రిక్ టన్నుల ధాన్యంను క్వింటాలుకు కామన్ రకమును రూ 2300,గ్రేడ్ ఏ రకమును రూ 2320 చొప్పున ప్రభుత్వంవారు (కనీస మద్దతు ధరకు) ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ వారు రైతుల కళ్ళాల వద్ద నుండే ధాన్యం సేకరించి ర్యాండమైజేషన్ పద్ధతిలో కాకుండా సమీప రైస్ మిల్లులకు ధాన్యమును తరలించుట ద్వారా కొనుగోలుచేయుటకు నిర్ణయిం చారని జెసి అన్నారు. ఏలూరు జిల్లాలో ప్రోక్యుర్మెంటు సపోర్టింగ్ ఏజన్సీల ద్వారా 250 రైతు సేవా కేంద్రాలను, ధాన్యం కొనుగోలు కేంద్రములుగా ఏర్పరచి ప్రతి దాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ధాన్యం కొనుగోలుకు అవసరమైన సాంకేతిక సిబ్బందితో గోనె సంచులు,అన్ని మౌలిక వసతుల ఏర్పాట్లు చేయుచున్నామని అన్నారు. ఈ విషయంలో రైతుల వద్ద నుండి కొనుగలు చేసిన ధాన్యంను రైస్ మిల్లులకు తరలించుటకుకు 700 వాహనలు అవసరమౌనని అంచనా వేయుగా అందులో భాగముగా జిల్లా రవాణా శాఖాధికారి, ఏలూరు వారి ద్వారా నేటివరకు 274 జీపీఎస్ పరికములు అమర్చిన వాహనాములు ఏర్పాటు చేశారు.

## నేడు మహాబుషి వాల్మికి జయంతి వేడుకాలు

ఏలూరు,మేజర్ న్యూస్: జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 17వ తేదీ గురువారం ఉదయం 9.30 గంటలకు ఏలూరు కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో మహాబుషి వాల్మికి జయంతి ఉత్సవం నిర్వహిస్తున్నట్లు జిల్లా బి.సి. సంక్షేమ అధికారి ఆర్.వి.నాగరాణి తెలిపారు.

## 'గూడెం'లో తక్కువ ధరకు వంటనూనెలు విక్రయం



తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్: తాడేపల్లిగూడెంలో ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు వంటనూనె ప్యాకెట్లను విక్రయించే కేంద్రాన్ని తాడేపల్లిగూడెం ఎమ్మార్వో సునీల్ కుమార్ బుధవారం ఉదయం ప్రారంభించారు. డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ ఆయిల్ విక్రయ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. పామాయిల్ సన్ఫవర్ ఆయిల్ ప్యాకెట్లను తక్కువ ధరకు విక్రయిస్తున్నారు. తాడేపల్లిగూడెం నవ్వారు పేటలో 14వ వార్డులో లక్ష్మీప్రసన్న ఎంటర్ప్రైజెస్ ఆధ్వర్యంలో ఆయిల్ ప్యాకెట్ల విక్రయ కేంద్రాన్ని ఎమ్మార్వో ప్రారంభించారు. డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు బోగవిల్లి రాజేశ్వరరావు (రాజా),అధ్యక్షులు తట్టవర్తి మల్లికార్జునరావు (మల్లి) ఆధ్వర్యంలో ఈ విక్రయ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ సభ్యులైన గ్రంధి శ్రీనివాస వరప్రసాద్ అసోసియేషన్ కౌంటర్ ఏర్పాటుకు సహకరించారు. గోల్డ్ విన్నర్ , సన్ డ్రాప్ కంపెనీలకు చెందిన ఆయిల్ ప్యాకెట్లను విక్రయి స్తున్నారు. సన్ ఫ్లవర్ ప్యాకెట్ 124 రూపాయలు, పామ్ ఆయిల్ 110 రూపాయలకు విక్రయిస్తున్నారు. సచివాలయం సిబ్బంది , జనసేన 14వ వార్డు సభ్యులు ఇన్చార్జులు పాల్గొన్నారు. ఉదయం 10 గంటల నుంచి 12 వరకు సాయంత్రం నాలుగు గంటల నుంచి ఆరు గంటల వరకు ఈ ఆయిల్ ప్యాకెట్లు విక్రయిస్తారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగస్వాములు కావాలి

– టిడిపి ఎస్.సి. సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జాలా బాలాజీ




ఏలూరు,మేజర్‌న్యూస్: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో పట్టభద్రులందరూ భాగస్వాములు కావాలని తేదేపా ఎస్.సి. సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జాలా బాలాజీ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక 3 డివిజన్ లో నవాబుపేట హిందూ బాలుర పాఠశాల, తూర్పు వీధి నగరపాలక ముస్లిం బాలుర ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు నమోదు కార్యక్రమం ప్రారంభించారు.

ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ ఏలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య(చంటి) ఆధ్వర్యంలో చేపడుతున్న ఓటు నమోదు కార్యక్రమం పట్టబద్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాబోయే ఉభయగోదావరి జిల్లాల పట్టబద్రుల ఎమ్మెల్సీ స్థానానికి కూటమి అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# పల్లెలను ప్రగతిబాటలో నడిపేందుకు పెద్ద ఎత్తున పనులు





**అత్తిలి,మేజర్‌న్యూస్:** పల్లెలను ప్రగతిబాటలో నడిపేందుకు ప్రభుత్వం గ్రామాలలో పెద్దఎత్తునపనులను చేపట్టడంజరిగిందని,ఎక్కువ పనిదినాలు కలిపించడం ద్వారా మరిన్ని నిధులు అభివృద్ధి పనులకు రాబట్టేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. బుధవారం అత్తిలి మండలం ఉరదాలపాలెం గ్రామంలో నిర్వహించిన పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ నిధులు రూ.1 కోటి 10 లక్షలు వ్యయంతో నిర్మించనున్న డ్రైను, సిమెంట్ రోడ్లకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, స్థానిక శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని సచివాలయం వద్ద ఏర్పాటుచేసిన సభలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ గ్రామాలలో కూలీలు ఆర్థిక ఇబ్బందులు పడకుండా అవసరమైన చోట నైపుణ్యం లేని పనులను ప్రభుత్వం కల్పిస్తుందని వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకుని తద్వారా గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు అయ్యి 20 సంవత్సరములు అయ్యిందన్నారు. స్థానిక శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రంలో అనేక అభివృద్ధి పనులకు నాంది పలకటం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పల్లె పండగ వారోత్సవాలను నిర్వహిస్తుందని చెప్పారు. ఈపనులన్నిటికీ వచ్చే సంక్రాంతి నాటికల్లా నిర్మాణాలు పూర్తి చేసు కోవా లనే సంకల్పంతో ఈ పల్లె పండగ కార్యక్రమాలు నిర్వహిం చడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి డా.కెసిహెచ్ అప్పారావు, పంచాయతీరాజ్ డిఈ బి.విజయ్‌కుమార్,తహసిల్దార్ డివి సుబ్రహ్మణ్యేశ్వర వంశీ,ఎంపీడీవో పి.సామ్యూల్, గ్రామ సర్పంచ్ తాతాజీ,సిబ్బంది పాల్గొన్నారు.

# లంకలకోడేరు జెడ్‌పి స్కూల్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన ఆర్‌జెడి



పాలకొల్లు,మేజర్ న్యూస్: రీజినల్ జాయింట్ డైరక్టర్ కాకినాడ , పశ్చిమ గోదా వరి జిల్లా ఇంచార్జ్ విద్యాశాఖాది కారిణి జి.నాగమణి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల లంకలకోడేరు ను ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాల యాజమాన్యం వారి ద్వారాసరఫరా చేయ బడిన గుర్తింపు కార్డులు విద్యార్థిని విద్యార్థులకు అందచేశారు. పదవ తరగతి విద్యార్థులు అందరితో సమావేశమై పబ్లిక్ పరీక్షలలో మంచి ఫలితాలు సాధించుటకు అవసర మైన సూచనలు, కార్యాచరణ ప్రణాళిక గురించిన సలహాలు ఇచ్చి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. తధనంతరం తరగతులలోని విద్యార్థుల ప్రగతిని పరిశీలించి వారికి పలు సూచనలు చేశారు. పాఠశాల అటల్ ల్యాబ్ ను సందర్శించి విద్యార్థులు రూపొందించిన రోబోటిక్,చంద్రయాన్ నమూనాలు జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో పాఠశాల జిల్లాలో ప్రధమ స్థానం సాధించడాన్ని ప్రశంసించారు. ఉపాధ్యాయ సిబ్బందితో సమావేశమై విద్యార్థుల ప్రగతి , ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా విద్యా బోధన చేసి సత్ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ సమావేశంలో మండల విద్యా శాఖాదికారులు జి.వీరాస్వామి, ఆర్‌విఎస్‌జిశర్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయిని పి.భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయ, ఉపాధ్యా యేతర సిబ్బంది, ఎం ఇ ఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు విద్యా సంస్థల్లో 50 శాతం రాయితీ ఇవ్వాలి

– జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వికి ఎపిడబ్ల్యూజెఎఫ్ నేతల వినతి



**ఏలూరు, మేజర్ న్యూస్:** ఏలూరు జిల్లా వ్యాప్తంగా కార్పొరేట్ పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని బుధవారం ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజెఎఫ్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నాయకులు ఏలూరు జిల్లా కలెక్టర్ కె.వెట్రీసెల్విని కలిసి విజ్ఞప్తి చేశారు.

ఈ మేరకు గుంటూరు,కృష్ణా జిల్లాల్లో జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం విద్యాసంస్థలలో ఇచ్చిన రాయితీ ధ్రువ పత్రాలను కూడా అందజేశారు. సంబంధిత అధికారులతో చర్చించి రెండు,మూడు రోజుల్లో జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ ను కలిసిన వారిలో ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్ కే జబీర్, హరీష్, రాష్ట్ర నాయకులు కె.బాలశౌరి,స్టాలిన్, ఋషిరావు, మిల్టన్, సతీష్, సజ్జి, దండే దొరబాబు,సత్యనారాయణ, శ్రీనివాసరావు, వెంకట్రావు, సన్నీతదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డుని పటిష్టం చేయాలి

**ఏలూరు,మేజర్ న్యూస్:** ఈనెల 18వ,తేదీన జరగబోవు ఐఎఫ్టియు రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ, బుధవారం ఐఎఫ్‌టియు అనుబంధ ఏపీ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో తంగెళ్లమూడి ఏరియా ఇఫ్ట్ స్థూపం వద్ద వాల్ పోస్టర్స్ ఆవిష్కరణ ద్వారా ప్రచార కార్యక్రమం చేపట్టడం జరిగినది.




ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏపీ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం ఏలూరు నగర ప్రధాన కార్యదర్శి నౌవుడు నెహ్రూ బాబు మాట్లాడుతూ జిల్లాలో సుమారు భవన నిర్మాణ కార్మికులు లక్ష 34 వేల మంది కార్మిక శాఖలో రిజిస్టర్ అయి ఉన్నారని, ఐదు సంవత్సరాల నాలుగు నెలల నుండి ఎటువంటి పరిహారాలు అందటం లేదని అన్నారు.

ఈనేపథ్యంలో ఈనెల 18వ,తేదీన విజయవాడలో ఎంబివికె భవన్‌లో జరుగుతున్నటువంటి ఐఎఫ్‌టియు, రాష్ట్ర సదస్సుని భవనిర్మాణ కార్మికులు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వర్మ, మత్తే భాస్కర్, కుమార్, నాగూరు, సత్తిబాబు,నారాయణ,సిద్దయ్య, మహేష్, బాక్సర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎల్ఎస్ పాయింట్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన జెసి ధాత్రి రెడ్డి



**కైకలూరు,మేజర్ న్యూస్:** మండల స్టాక్ పాయింట్ నుంచి రేషన్ దుకాణాలకు నిత్యావసర సరుకులు సరఫరాకు అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి తెలిపారు. బుధవారం కైకలూరు లోని ఎంఎల్ఎస్ పాయింట్ ను జెసి పి.ధాత్రిరెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు.నిల్వల వివరాలను పరిశీలించారు. జెసి వెంట ఏలూరు ఆర్డీవో అచ్యుత్ అంబరీష్, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజరు శ్రీ లక్ష్మీ,మండల తాహసిల్దారు,గ్రామ రెవెన్యూ అధికారులు తదితరులు ఉన్నారు.

# దివ్యాంగ పిల్లల తల్లిదండ్రులకు అవగాహన




ముదినేపల్లి ,మేజర్ న్యూస్ : అంగవైకల్య పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం కోసం ముదినేపల్లి భవిత కేంద్రంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముదినేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.విజయ్ కుమార్ మాట్లాడుతూ భవిత కేంద్రంలో దివ్యాంగ పిల్లలకు పలు అభ్యాసన ప్రక్రియ ద్వారా వారి జీవిత విధానం సులభతరం అవుతుందన్నారు. పాఠశాలల్లో ఉన్న నిర్దిష్ట అభ్యాసన గల పిల్లలు ప్రస్తుతం వారిలో చాలావరకు మెరుగు పడుతుందన్నారు. పిల్లల అభివృద్ధి కోసం చేపడుతున్న పలు కార్యక్రమాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐఆర్పిఇలు బి.నీలిమ, యు.మోహన ఫణి కుమారి,విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం తల్లిదండ్రులు, పిల్లలు, భవితసిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు.

# బాలుర వసతి గృహాలను తనిఖీ చేసిన జిల్లా జడ్జి



**ఏలూరు,మేజర్ న్యూస్:** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్,జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తం కుమార్ ఆధ్వర్యంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ స్థానిక ఏలూరులో రైల్వే స్టేషన్ దగ్గరలోని సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహాలను తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న వసతుల పైన అలాగే వసతి గృహాల పరిశుభ్రత, మంచినీరు, ఆహారము, వైద్యం,రక్షణ సదుపాయాల పైన అడిగి తెలుసుకున్నారు. వసతి గ్రహాల పరిసరాలను పరిశుభ్రతను మరింత మెరుగుపరుచుకోవాలని సూచించారు,డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్నదని వంటశాల స్నానాల గదులు పరిశుభ్రత పైన ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు అలాగే ఏవైనా సమస్యలు ఉన్న పై అధికారులకు తెలియజేసిన తక్షణ చర్యలు తీసుకుంటారని, అవసరమైన పక్షంలో న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించవచ్చని తెలియజేశారు విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వసతి గృహం వార్డెన్ రాజబాబు పాల్గొన్నారు.